# తల్లాడ మండల ఉప సర్పంచ్ కమిటీని ఎన్నిక






- ఉప సర్పంచ్ ల ఫోరం తల్లాడ మండల అధ్యక్షులు గా పెడిపల్లి జగన్ మోహన్ రావు
- ప్రధాన కార్యదర్శి గుజ్జర్లపుడి చింటూ

ఖమ్మం జిల్లా/ తల్లాడ టౌన్ ఆగస్టు 9( అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు శెట్టి శ్రీనివాస్ సమక్షంలో తల్లాడ మండల ఉప సర్పంచ్ ల ఆధ్వర్యంలో తల్లాడ తాసిల్దార్ ఆఫీస్ పక్కన గల అంబేద్కర్ భవనం లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ...నిన్న నిజామాబాద్ జిల్లాలోనిజక్రాన్‌పల్లి మండల కేంద్రంలో రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు భూమన్న యాదవ్ ఉప సర్పంచులకు చెక్ పవర్ రద్దు చేయాలి అని కోరడాన్ని ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు, జిల్లా బాధ్యులు మండల ఉప సర్పంచ్ లు తీవ్రంగా ఖండించారు..అలాగే మండల ఉప సర్పంచ్ లకు మన ఫోరం ఎలా ఏర్పడింది... ఫోరం యొక్క కర్తవ్యాన్ని ఉప సర్పంచ్ లకు తెలియజేస్తూ చెక్ పవర్ పరిరక్షణ: అన్ని రకాల పంచాయతీ నిధుల విత్‌డ్రాయల్స్ కేంద్ర, రాష్ట్ర నిధులు, స్థానిక పన్నులు పై ఉప సర్పంచ్‌ల ఉమ్మడి సంతక అధికారం ఎలాంటి కోత లేకుండా కొనసాగాలి.ప్రత్యేక నిధుల కేటాయింపు: ఉప సర్పంచ్‌గా గెలిచిన వార్డుతో పాటు, గ్రామంలోని కొన్ని ప్రత్యేక పనుల కోసం ఉప సర్పంచ్‌కు విడిగా కొంత బడ్జెట్ కేటాయించాలి.

స్పష్టమైన విధివిధానాలు (గైడ్‌లైన్స్): సర్పంచ్, ఉప సర్పంచ్ మధ్య అధికారాల విభజనపై పంచాయతీరాజ్ శాఖ మరింత స్పష్టమైన గైడ్‌లైన్స్ ఇవ్వాలి, ప్రోటోకాల్ పాటించాలి .... ప్రభుత్వ అధికారికంగా వేసే శిలాఫలకాలపై ఉపసర్పంచ్ పేరు కూడా ఉండాలి...గౌరవ వేతనం గౌరవ వేతనాన్ని 5000 రూపాయలు ఇవ్వాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రక్షణ మరియు గౌరవం ప్రోటోకాల్ ప్రకారం ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్‌లకు తగిన ప్రాధాన్యత, గౌరవం దక్కేలా చట్టపరమైన రక్షణలు కల్పించాలి.గ్రామాలలో ఉప సర్పంచ్ జరుగుతున్న అన్యాయాలు అక్రమాలపై దాడులపై వివరంగా మాట్లాడారు.....ఈ సమావేశానంతరంతల్లాడ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.....

ఉప సర్పంచ్ ల ఫోరం తల్లాడ మండల అధ్యక్షులు గా పెడిపల్లి జగన్ మోహన్ రావు (కొండవాటిమెట్టు గ్రామం ) ప్రధాన కార్యదర్శి గుజ్జర్లపుడి చింటూ (మంగపురం గ్రామం)ఉపాధ్యక్షులుగా బండి బాలశౌరి (లక్ష్మీపురం గ్రామం)సహాయ కార్యదర్శి సాదాం రమేష్ ( కేశవాపురం గ్రామం )కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా/నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులందరికీ హృదయపూర్వక అభినందనలు...ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు ఇనపనూరి సుహాసిని (సురేష్) తో పాటు తల్లాడ మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన గౌరవ ఉప సర్పంచ్ లు.....మండల కమిటీకి ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ....జిల్లా అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియజేస్తూగ్రామాల అభివృద్ధిలో ఉపసర్పంచుల పాత్ర అత్యంత కీలకమైనది. మన నాయకత్వంలో మండలం లోని ఉప సర్పంచ్ సమస్యల పరిష్కారానికి, గ్రామ పంచాయతీల బలోపేతానికి ఈ కమిటీ నిరంతరం కృషి చేస్తుంది అని ఉప సర్పంచులు అదరం ఐక్యంగా పోరాడుతామని పిలుపునిచ్చారు..

## ఐర్లాండ్ గడ్డపై వైరా యువతి సత్తా

- 'మిస్ యూనివర్స్ ఇండియా-2026'లో నంబర్ వన్ రన్నరప్‌గా కుమారి మాదినేని నిఖిత
- మాదినేని సునీతదుర్గ ప్రసాద రావు
- దంపతుల చిన్న కూతురు నిఖిత





ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ ఆగస్టు 9 రం న్యూస్) వైరా మున్సిపాలిటీ 12వ వార్డుకు చెందిన కౌన్సిలర్ మాదినేని సునీత దుర్గ ప్రసాద్ దంపతుల చిన్న కుమార్తెకుమారి మాదినేని నిఖిత అంతర్జాతీయ వేదికపై సత్తా చాటారు. ఐర్లాండ్‌లో నిర్వహించిన 'మిస్ యూనివర్స్ ఇండియా-2026' అందాల పోటీల్లో ప్రతిభ కనబరిచి నంబర్ వన్ రన్నరప్‌గా నిలిచి ప్రత్యేక గుర్తింపు సాధించారు.భారతీయ సంస్కృతి,ప్రతిభనుప్రతిబింబిస్తూ అంతర్జాతీయ వేదికపై నికిత కనబరిచిన ప్రతిభ పలువురిని ఆకట్టుకుంది. విదేశీ గడ్డపై రాణిస్తూ తెలంగాణ ప్రాంతంలోని ఖమ్మం జిల్లా, వైరా ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటు భారతదేశ ఖ్యాతిని చాటారని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.చిన్ననాటి నుంచే ప్రతిభను పెంపొందించుకుంటూ అందాల పోటీలో అగ్రస్థానానికి చేరుకోవడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు. నికిత విజయంతో వైరా ప్రాంతంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.ఈ సందర్భంగా రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు మాదినేని నికితకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ వేదికలపై విజయాలు సాధించి వైరా, ఖమ్మం జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అభినందన లు తెలిపిన వారు నాయకులు మాజీ ఎంపీపీ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టా కృష్ణ అర్జున రావు వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొల్లా రాంబాబు వైరా మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షులు అప్పం సురేష్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాదినేని లక్ష్మణరావు నాగరాణి రంగా సత్యనారాయణ కొత్త వెంకటేశ్వరరావు నల్లమోతు లక్ష్మీనారాయణ నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు కొల్లా రాంబాబు వజినేపల్లి చక్రవర్తి మిట్టపల్లి కిరణ్ కుమార్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## సమాజంలో ప్రతి పౌరుడు సేవలందించాలి

- సమాజం పట్ల బాధ్యత వహించాలి ..
- డాక్టర్ కాప మురళీకృష్ణ




ఖమ్మం జిల్లా/వైరా టౌన్ ఆగస్టు 9 (అక్షరం న్యూస్)

సమాజం పట్ల ప్రతి పౌరుడు బాధ్యతతో కూడిన సేవలందించాలని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం వైరా లయన్స్ క్లబ్బుల సేవా కార్యక్రమాల్లో భాగంగా బీటెక్ విద్యార్థికి ల్యాప్టాప్ కోసం ఆర్థిక సాయం బైపిసి ఫస్ట్ ఇయర్ చదువుతున్న అఖిలశ్రీ కి సైకిల్ చర్చికి మైక్ సెట్ వితరణకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమైన ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారని వారికి చేయూతనందించాలని సూచించారు. ప్రతి మనిషి సమాజానికి ఉపయోగపడాలని తెలిపారు ప్రతి శనివారం సర్వీస్ డే గా క్లబ్బులన్నీ కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిఈటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యాం బాబు జిల్లా ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ పెనుగొండ ఉపేందర్ రావు రీజియన్ సెక్రటరీ బుచ్చి రామారావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొల్లా రాంబాబు సెక్రటరీ కొదుమురి రవి గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు ఉయ్యూరి రామకృష్ణ ట్రెజరర్ మచ్చా రామారావులయన్స్ క్లబ్ ఆఫ్ అవని అధ్యక్షురాలు గద్దె నీరజ సెక్రటరీ సుగ్గల మాధవి కోశాధికారి కొదుమూరి భాగ్యలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు నూకల ప్రసాద్ రావు లయన్స్ క్లబ్ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు చింతలపూడి వెంకటేశ్వరరావు పుష్పలత రాజ్యలక్ష్మి విజయలక్ష్మి మల్లేశ్వరి సునీత మణి రత్నకుమారి విజయ రాణి శ్రావణి అరుణ తదితరులు పాల్గొన్నారు.




# గోదావరిఖనిలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ



కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 09/అక్షరం న్యూస్;

గ్లోబల్ షోటోకాన్ కరాటే దు ఇండియా, కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు కరాటే మాస్టర్ ఎస్.కె. జలీల్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటారు.ఆదివారం రోజున గోదావరిఖనిలోని అమృత ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో వివిధ జిల్లాల నుండి సుమారు 400 మంది కరాటే క్రీడాకారులు పాల్గొని వివిధ విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.ఇందులో హుజురాబాద్ కు చెందిన ఎస్.కె. జలీల్ శిష్యులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.పతకాలు సాధించిన విద్యార్థులు:్న ఎస్.కె. సాదుల్లా బాబా - 14 సం. విభాగంలో కటాస్ లో గోల్డ్, స్పారింగ్ లో సిల్వర్ ్న ఎం. భాను తేజ - 15 సం. విభాగంలో కటాస్ లో గోల్డ్ మెడల్ ్న సి.హెచ్. సాయి చరణ్ - 13 సం. విభాగంలో కటాస్ మరియు స్పారింగ్ లో రెండు గోల్డ్ మెడల్స్ ్న జున్ను కావ్య - 16 సం. బాలికల విభాగంలో కటాస్ లో గోల్డ్ మెడల్ ్న ఎండి. హుమేరా తస్లీమ్ - 10 సం. విభాగంలో కటాస్ లో గోల్డ్ మెడల్ ్న పి. సహస్ర - 15 సం. విభాగంలో కటాస్ లో గోల్డ్ మెడల్ ్న పి. కిరణ్మయి - 13 సం. బాలికల విభాగంలో కటాస్ లో గోల్డ్ మెడల్ ్న వి. వినూత్న - 10 సం. విభాగంలో కటాస్ లో గోల్డ్ మెడల్ ్న ఎండి. సహారా - 8 సం. విభాగంలో గోల్డ్ మెడల్ ్న జి. నక్షత్ర - 12 సం. విభాగంలో కటాస్ లో గోల్డ్ మెడల్ ్న హేమ - 7 సం. విభాగంలో కటాస్ లో గోల్డ్ ్న పి. నిస్సి - 9 సం. విభాగంలో గోల్డ్ మెడల్ పతకాలు సాధించిన విద్యార్థులను, కరాటే మాస్టర్ ఎస్.కె. జలీల్ ను హుజురాబాద్ టౌన్ సీఐ కరుణాకర్ , తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ , 17వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఖలీద్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఞ రిటైర్డ్ పర్సన్స్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, మహాత్మా జ్యోతిరావు పూలే మాజీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ , న్యూ కాకతీయ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ , డైరెక్టర్లు గోపాల్ సార్, వెంగళరావు , కాంగ్రెస్ నాయకులు గోస్కుల మధు. తదితరులు అభినందించారు.

# ప్రజా సంఘాలు నిర్వహించే జైలు బారో కార్యక్రమానికి కెవిపిఎస్ మద్దతు

**కవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్**

కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 09/అక్షరం న్యూస్ ,: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రేపు జరిగే జైలు బారో కార్యక్రమానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మద్దతిస్తుందని జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరు కిషోర్ తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాల్లో ప్రభుత్వ రంగా సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి కార్మికులకు వ్యవసాయ కార్మికులకు రైతందానికి తీవ్రమైన నష్టం చేస్తుందని పేర్కొన్నారు. 2004వ సంవత్సరంలో



ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి వి బి జి రామ్ గా పేరు మార్పు అందులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఇవ్వాలని చట్టం తీసుకువచ్చి ఉపాధి హామీ పథకాన్ని పేద ప్రజలకు అందకుండా కుట్ర చేస్తుందని అదేవిధంగా రైతాంగానికి కనీసం మద్దతు ధర ఇవ్వకుండా రైతు వ్యతిరేక కట్టాలని తీసుకొస్తూ రైతాంగాన్ని తీవ్ర నష్టం చేసే విధంగా చేస్తుందని కార్మికులకు వారి హక్కులను కాలరాస్తూ 29 చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా విభజించి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే విధంగా చట్టాలను తీసుకొచ్చి వారి హక్కులనుప్రజా సంఘాలు దళిత సంఘాలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# దర్శకుడు లోకేశ్ కనగరాజ్ హీరోగా మెప్పించాడా?

సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా కోలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న లోకేశ్ కనగరాజ్, మెగాఫోన్ పక్కన పెట్టి తొలిసారిగా పూర్తి స్థాయి కథానాయకుడిగా నటించిన చిత్రం ‘డీసీ’. విలక్షణ దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ తెరకెక్కించిన ఈ రా అండ్ రస్టిక్ యాక్షన్ డ్రామా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను ఏ మేరకు అలరించిందో పూర్తి రివ్యూలో తెలుసుకుందాం.వీశీజఱవ =వజఱవఖం ఙ్రాతీవజఱవఖం



### కథ

ప్రభుత్వ ఆయుధాలను రవాణా చేస్తున్న వాహనాన్ని దేవదాస్ (లోకేశ్ కనగరాజ్) అండ్ గ్యాంగ్ అత్యంత వ్యూహాత్మకంగా అడ్డగించి లూటీ చేస్తుంది. ఆ లూటీ చేసిన గన్‌తోనే ఒక ఎస్పైని దారుణంగా హత్య చేయడంతో, పోలీస్ డిపార్ట్‌మెంట్ ఈ కేసును సవాల్‌గా తీసుకుని ఓ స్పెషల్ టీమ్‌ను రంగంలోకి దించుతుంది. పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో దేవదాస్ గ్యాంగ్ ఒక లాడ్జిలో ఆశ్రయం పొందుతుంది. అక్కడ బార్‌లో పాడుకునే పార్వతి (సంజయ్ కృష్ణమూర్తి)తో దేవదాస్‌కు ఏర్పడిన పరిచయం కాస్తా ప్రేమగా మారుతుంది. అయితే అనూహ్యంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో పార్వతి మరణిస్తుంది. ఆ తర్వాత పోలీసుల కంటపడకుండా తిరుగుతూ, వేశ్యవాటికలో చిక్కుకున్న చంద్రిక (వామికా గబ్బి)ని దేవదాస్ కలుస్తాడు. అసలు దేవదాస్ గ్యాంగ్‌స్టర్‌గా ఎందుకు మారాల్సి వచ్చింది? ఎస్పైని హత్య చేయాల్సిన అవసరం అతనికి ఎందుకు వచ్చింది? చంద్రికను కలిశాక అతడి జీవితం ఎలాంటి మలుపు తిరిగింది? అనేదే ఈ చిత్ర అసలు కథ.

### విశ్లేషణ

“తప్పు చేస్తే దండించడానికి పోలీసులు వస్తారు.. కానీ, ఆ పోలీసులే తప్పు చేస్తే ఎవరిని ప్రశ్నించాలి?” అనే ఆసక్తికరమైన మరియు పవర్‌ఫుల్ పాయింట్‌తో దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ ఈ కథను నడిపించారు. ఇదొక క్లాసిక్ రివెంజ్ డ్రామా అయినప్పటికీ, ఇందులో ప్రేమ, స్నేహం, వ్యవస్థలోని లోపాలను చూపించే ప్రయత్నం చేశారు. అయితే కథాకథనాల విషయంలో దర్శకుడు మరింత పకడ్బందీగా వ్యవహరించాల్సి ఉంది. సినిమా ప్రథమార్ధం చాలా నెమ్మదిగా, సాగదీతగా అనిపిస్తుంది. ఆయుధాల లూటీ, ఎస్పై హత్య, ఆ తర్వాత దేవదాస్ పరారీ, పార్వతితో నడిచే లవ్ ట్రాక్ వంటి సన్నివేశాలు ప్రేక్షకుడిని పెద్దగా ఆకట్టుకోలేవు. ఎప్పుడైతే పోలీసుల కాల్పుల్లో పార్వతి పాత్ర అంతమవుతుందో, అప్పుడే కథ అసలు రూపం సంతరించుకుని వేగం పుంజుకుంటుంది. ఇక ఇంటర్వెల్ బ్యాక్‌లో వచ్చే యాక్షన్ బ్లాక్ సినిమా స్థాయిని ఒక్కసారిగా పైకి లేపుతుంది. ద్వితీయార్థమే ఈ చిత్రానికి అసలైన ప్రాణం అని చెప్పవచ్చు. దేవదాస్, చంద్రికల మధ్య నడిచే ఎమోషనల్ సీన్స్ సినిమాను నిలబెట్టాయి. డబ్బు కోసం చంద్రిక వేసే ప్లాన్, పోలీసులకు దొరికిపోయిన దేవదాస్‌ను రక్షించడానికి ఆమె నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లే సన్నివేశం సినిమాలోనే హైలైట్‌గా నిలుస్తుంది. ఇక క్లైమాక్స్‌లో వచ్చే హెవీ యాక్షన్ సీక్వెన్స్, దానికి ముగింపుగా ఇచ్చిన ఎమోషనల్ టచ్ ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇస్తుంది.

### నటీనటుల ప్రతిభ..

దర్శకుడిగా బ్లాక్‌బస్టర్ హిట్లు ఇచ్చిన లోకేశ్ కనగరాజ్, నటుడిగా తన మొదటి ప్రయత్నంలోనే మంచి పరిణతి చూపించారు. నటనకు పెద్దగా ఎక్స్‌ప్రెషన్స్ స్కోప్ లేని సీరియస్ రోల్ అయినప్పటికీ, తన బాడీ లాంగ్వేజ్‌తో యాక్షన్ సీన్లలో అదరగొట్టేశారు. ఇక ఈ సినిమాకు అసలైన షో స్టాపర్ మాత్రం వామికా గబ్బి. చంద్రిక పాత్రలో ఆమె జీవించిన తీరు, అభినయం, హావభావాలు సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సెకండాఫ్‌లో ఆమె నటన సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. మిగిలిన నటీనటులు తమ పాత్రల పరిధి మేరకు చక్కగా నటించారు.

### సాంకేతికంగా

ఈ చిత్రానికి ప్రధాన బలం అనిరుధ్ రవిచందర్ సంగీతం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాను ఎలివేట్ చేసింది. ఇంటర్వెల్ బ్లాక్, పోలీస్ స్టేషన్ సీన్లలో అనిరుధ్ మ్యూజిక్ థియేటర్లలో గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. ముకేశ్ సినిమాటోగ్రఫీ రా అండ్ రస్టిక్ మూడ్‌కు తగ్గట్టుగా చాలా నేచురల్‌గా ఉంది. ఎడిటింగ్ ఇంకాస్త క్రిస్పీగా ఉంటే సినిమా మరింత వేగంగా ఉండేది. స్క్రీన్ ప్లే విషయంలో దర్శకుడు మరికొంత కసరత్తు చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేది.

# వరుణ్ తేజ్ హిట్ కొట్టాడా?

భయపెట్టడం, అంతలోనే నవ్వించడం, లాజిక్‌ను పక్కన పెట్టి మ్యాజిక్ చేసే వెసులుబాటు హారర్ కామెడీ జానర్‌కు ఉంటుంది. వరుణ్ తేజ్ తన కెరీర్‌లో తొలిసారి ‘కొరియన్ కనకరాజు’ తో ఈ జానర్‌ను టచ్ చేశాడు. రాయలసీమ యువకుడి శరీరంలో కొరియన్ గ్యాంగ్‌స్టర్ ఆత్మ ప్రవేశిస్తే ఏమవుతుంది? అనే ఐడియాతో దర్శకుడు మేర్లపాక గాంధీ ఈ కథను తీర్చిదిద్దాడు. మరి ఈ కొరియన్ ఆత్మ కథ ఎలాంటి నవ్వులు పంచింది? ఎంతలా భయపెట్టింది?




### కథ:

అనంతపురం జిల్లా పెనుగొండకు చెందిన కనకరాజు (వరుణ్ తేజ్) చెక్కభజన ప్రదర్శనలు చేస్తూ సరదాగా గడిపేస్తుంటాడు. కియా ఫ్యాక్టరీలో పనిచేసే చైత్ర (రితికా నాయక్)ను ప్రేమిస్తాడు. ఇదే సమయంలో కొరియా నుంచి వచ్చిన ఓ గ్యాంగ్‌స్టర్ ఆత్మ కనకరాజు శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఆ ఆత్మ ఎవరిది? దాని లక్ష్యం ఏమిటి? దాని నుంచి బయటపడేందుకు కనకరాజు ఎందుకు కొరియా వెళ్లాల్సి వచ్చింది? అనేదే మిగతా కథ.

### విశ్లేషణ:

హారర్ కామెడీ సినిమాల్లో ఓ ఆత్మ మరో శరీరంలో ప్రవేశించడం కామన్. కాకపోతే ఇందులో అది కొరియన్ ఆత్మ కావడం కొత్తదనాన్ని తీసుకొచ్చింది. కనకరాజు కుటుంబం, ఊరి గొడవలు, ప్రేమకథ... ఇవన్నీ పాత్రల పరిచయానికి వాడుకున్నారు. అయితే ప్రేక్షకుడు ఎదురుచూసేది కొరియన్ ఆత్మ ఎంట్రీ కోసమే. ఎందుకంటే ట్రైలర్‌లోనే కథను రివీల్ చేశారు. దీంతో ఆ కీలక ఘట్టం ఇంటర్వెల్‌కు దగ్గరగా రావడం వల్ల ఫస్ట్ హాఫ్‌లో కొంత నత్తనడక కనిపిస్తుంది. అయితే వరుణ్, సత్య కామెడీ చాలా సన్నివేశాలను నిలబెట్టింది. ఇంటర్వెల్ తర్వాత కొరియన్ ఆత్మ గతం రివీల్ అవుతుంది. అక్కడి వరకు ఆసక్తిగా సాగిన కథ, ఆ తర్వాత కాస్త నెమ్మదిస్తుంది. అయితే ప్రీ-క్లైమాక్స్ నుంచి మళ్లీ ట్రాక్‌లో పడుతుంది. క్లైమాక్స్‌కు ముందు వచ్చే క్షుద్రపూజ ఎపిసోడ్ సినిమాకు మరో హైలైట్‌గా నిలిచింది.



### ఎవరెలా చేశారంటే..

వరుణ్ తేజ్ డబుల్ యాక్షన్ చక్కగా కుదిరింది. కనకరాజుగానూ, కొరియన్ గ్యాంగ్‌స్టర్ ప్రభావం కనిపించే షేడ్స్‌లోనూ మంచి ఎనర్జీతో నటించాడు. ముఖ్యంగా కామెడీ టైమింగ్, రాయలసీమ యాస ఆకట్టుకుంటాయి. సత్య ఈ సినిమాకు పెద్ద బలం అనడంలో అతిశయోక్తి లేదు. దాదాపు ప్రతి కామెడీ సీన్‌లో తన టైమింగ్‌తో నవ్వులు పంచాడు. మురళీధర్ గౌడ్‌తో అతని కాంబినేషన్ కూడా బాగా వర్కౌట్ అయింది. రితిక నాయక్ తన పాత్రకు న్యాయం చేసింది. శ్రీనివాస్ అవసరాల పాత్రలో ఎమోషన్‌ను ఇంకా బలంగా రాయాల్సింది. సునీల్ పాత్ర రెండు సన్నివేశాలకే పరిమితమవుతుంది. బుల్లిరాజు కొన్ని నవ్వులు పంచాడు.

### టెక్నికల్‌గా ఎలా ఉందంటే..

తమన్ నేపథ్య సంగీతం హారర్, కామెడీ రెండింటినీ సమతుల్యం చేసింది. పాటలు కూడా కమర్షియల్ టచ్‌తో ఆకట్టుకుంటాయి. కొరియాలో చిత్రీకరించిన విజువల్స్ సినిమాకు ఫ్రెష్ లుక్ తీసుకొచ్చాయి. మేర్లపాక గాంధీ రాసుకున్న కొన్ని డైలాగులు బాగా పేలాయి. నిర్మాణ విలువలు కూడా బాగున్నాయి.

## ‘కపాలి’లో కీలకంగా

నారా రోహిత్ హీరోగా రూపొందుతున్న పోలీస్ నేపథ్య సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ ‘కపాలి’. హన్సిక మోత్వాని కథానాయిక. రామ్ గన్ని దర్శకుడు. కల్యాణ చక్రవర్తి మంథినా, భానుకిరణ్ ప్రతాప నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని మేకర్స్ ఆనందం వెలిబుచ్చుతున్నారు.ఆదివారం కథానాయిక హన్సిక మోత్వానీ పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ.. ఈ సినిమాలోని ఆమె ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్న హన్సికను ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఈ కథలో ఆమె పాత్ర ప్రాధాన్యతను ఈ స్టిల్ తెలియజేస్తున్నది. ఆమె చుట్టూ ఉన్న మిస్టీరియస్ ఎలిమెంట్స్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ఈ చిత్రానికి నిర్మాణం: సప్త అశ్వ మీడియా వర్క్స్



## నాడు కలవలేకపోయా.. నేడు కలిసి నటించా..!



“విశ్వనాథ్ అండ్ సన్స్’లో సూర్యసార్‌తో కలిసి నటించడం నిజంగా నాకు అనుకోని వరమే’ అంటున్నది కేరళ కస్తూరి మమితాబైజు. ప్రస్తుతం ప్రతిష్టాత్మక చిత్రాల్లో నటిస్తూ ఫుల్ ఫామ్‌లో ఉన్నది ఈ అందాల భామ. ఆమె సూర్యకు జోడీగా నటించిన ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ సినిమా ఈ నెల 14న విడుదల కానున్నది. ఈ సందర్భంగా కొచ్చీలో జరిగిన ఈ సినిమా ఈవెంట్‌లో సూర్య అభిమానిగా మారిపోయింది మమితాబైజు. 2015లో సూర్యను కలవాలని తాను ప్రయత్నించిన క్షణాలను ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నది.‘2015లో నేను 8వ తరగతి చదువుతున్నాను. అదే స్కూల్‌లో మా అన్నయ్య 11వ తరగతి చదువుతున్నాడు. ఆ ఏడాది ఏదో సినిమా ఈవెంట్‌కి కొచ్చీలోని ఓ మాల్‌కి సూర్యసార్ వచ్చారు. దాంతో మా అన్నయ్య.. తన స్నేహితులతో కలిసి సూర్య సార్‌ని చూసేందుకు కొచ్చీ వెళ్లాడు. అప్పుడు అన్నయ్యతో కలిసి నేనూ కొచ్చీ వెళ్లాలని ట్రై చేశాను. కానీ అమ్మానాన్న వెళ్లనివ్వలేదు. ఆ తర్వాత సూర్యసార్‌తో దిగిన ఫొటోలను మా అన్నయ్య నాకు చూపించాడు. వాటిని చూసి నిరాశకు లోనయ్యాను. కానీ ఇప్పుడు ఆయనతో కలిసి ఓ సినిమాలో నటించాను. ప్రస్తుతం ఆయనతో కలిసి ఇక్కడ నిలబడ్డాను. ఇది నాకొక గొప్ప గౌరవం’ అంటూ భావోద్వేగానికి లోనయింది మమితాబైజు.

## విభిన్నమైన జానర్లలో..



అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ప్రస్తుతం ‘రాకా’ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో అట్లీ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం ముంబైలో జరుగుతున్నది. అక్కడ అల్లు అర్జున్‌పై కీలక సన్నివేశాలను దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్నారు. ఈ విషయాన్ని వైజాగ్‌లో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో బన్నీ స్వయంగా వెల్లడించారు. వినూత్నమైన సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో టైమ్ ట్రావెల్ వంటి సరికొత్త కాన్సెప్ట్‌తో హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రం ‘రాకా’. ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలే ఉన్నాయి.ఈ సినిమా తర్వాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో సినిమా చేస్తారు బన్నీ. అది రా అండ్ రస్టిక్ జానర్‌లో సాగే అడ్వెంచరస్ థ్రిల్లర్ అని తెలుస్తున్నది. ఓ కొత్త ప్రపంచంలో సాహసాలతో కూడిన ప్రయాణమే ఈ సినిమా కథాంశమని వినికిడి. ఈ సినిమా తర్వాత మలయాళ టాలెంటెడ్ డైరెక్టర్ బాసిల్ జోసెఫ్ దర్శకత్వంలో సినిమా చేయనున్నారు బన్నీ. అత్యున్నత సాంకేతిక విలువలతో కూడిన సూపర్‌హీరో మూవీ ఇదని తెలిసింది. ఇలా విభిన్నమైన జానర్లలో లార్జర్‌దేన్ లైఫ్ కాన్సెప్ట్‌లతో దూసుకుపోతున్నారు బన్నీ.

## నేరపరిశోధనలో డిటెక్టివ్ జీవన్



సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న కామెడీ ఎంటర్‌టైనర్ ‘సుధీర్స్ జోకర్’. అయేషా కథానాయిక. పీఎస్ సునీల్ పుప్పాల దర్శకుడు. శ్రీనివాసులు పీవీ, విజయ్ దొంకాడ, శ్రీధర్ మక్కువ నిర్మాతలు. మురళీశర్మ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. మురళీశర్మ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాలో ఆయన పోషిస్తున్న ‘డిటెక్టివ్ జీవన్’ పాత్రను పరిచయం చేస్తూ ఓ స్పెషల్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు.మురళీశర్మ కెరీర్‌లో ‘డిటెక్టివ్ జీవన్’ మరో గొప్ప పాత్రగా నిలుస్తుందని, హీరో చేస్తున్న క్రైమ్‌ని తన ఇంటెలిజెన్స్, ఎక్స్‌పీరియన్స్‌తో డీకోడ్ చేసేందుకు డిటెక్టివ్ జీవన్ ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? అనేది ఇందులో ఆసక్తికరమైన అంశమని మేకర్స్ చెబుతున్నారు. అభిరామి, అజయ్‌ఘోష్, రమేశ్ ఇందిరా, విష్ణు ఓయ్, మురళీధర్‌గౌడ్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అహ్మద్ షరీఫ్, సంగీతం: లియోన్ జేమ్స్.

## ఆరుష్‌కు కాంస్యం



హైదరాబాద్, ఆట ప్రతినిధి: జైపూర్‌లో జరుగుతున్న 42వ సబ్ జూనియర్ నేషనల్ ఆక్వాటిక్ చాంపియన్‌షిప్స్‌లో తెలంగాణ స్విమ్మర్ ఆరుష్ దాస్ కాంస్యంతో మెరిశాడు. ఆదివారం జరిగిన బాయ్స్ 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఫైనల్‌లో ఆరుష్.. 29.44 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తిచేసి మూడో స్థానంతో కాంస్యం సాధించాడు. సాయ్‌లో స్విమ్మింగ్ కోచ్ ఆయుష్ యాదవ్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన అతడికి జాతీయ స్థాయిలో ఇదే తొలి పతకం కావడం గమనార్హం.

## బీసీసీఐ, భారత మేనేజ్‌మెంట్‌తో అంతరం లేదు..



**ఆటగాళ్ల పురోగతిపై చర్చిస్తూనే ఉంటాం..!**

భారత క్రికెటర్లు తరచూ గాయపడడం, త్వరగా కోలుకోకపోవడం జట్టు కూర్పును దెబ్బతీస్తున్నాయి. ఆటగాళ్లు ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటుండడంతో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. దాంతో, బీసీసీఐ అత్యవసర సమీక్షకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో సీఓఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. బీసీసీఐ, భారత మేనేజ్ మెంట్‌తో తమకు సత్సంబంధాలే ఉన్నాయని, తరచూ మాట్లాడుకుం టామని లక్ష్మణ్ వెల్లడించాడు. ఇటీవల కాలంలో విదేశీ పర్యటనకు భారత ఆటగాళ్లు అందుబాటులో ఉండడం లేదు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేరిన వాళ్లు.. త్వరగా కోలుకోవడం లేదు. పునరాగమనం చేసినా మళ్లీ గాయాలతో సీఓఈ గూటికి చేరుతున్నారు. దాంతో, సీఈఓకి బీసీసీఐ, సెలెక్టర్ల మధ్య అంతరం ఏర్పడిందనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సీఈఓ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ స్పందిస్తూ.. కమ్యూనికేషన్ గ్యాప్ లేనేలేదని స్పష్టం చేశాడు.'భారత మేనేజ్‌మెంట్(మహిళలు, పురుషుల జట్లు), స్పోర్ట్స్ సైన్స్ మెడిసిన్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, సెలెక్టన్ కమిటీల మధ్య పరస్పర పహకారం చాలా బాగుంది. ఎలాంటి అవాంతరాలు లేవు. సీఓఈలో ఆటగాళ్లు కోలుకోవడం ఆసల్యం అవుతుంటే.. అసలు ఏం జరుగుతోంది? అనేది చీఫ్ సెలెక్టర్, హెడ్‌కోచ్‌లతో మాట్లాడిన అవసరముంది. కోలుకుంటున్న క్రికెటర్లు శ్రీలంక సిరీస్‌లో ఆడేందుకు సిద్ధంగా లేరు. రికవరీ అనేది ఆటగాళ్లు, జట్టుకు సంబంధించినది. కాబట్టి.. మా మధ్య చర్చ జరుగుతూనే ఉంటుంది' అని లక్ష్మణ్ పేర్కొన్నాడు.

## హై జంప్‌లో భారత్‌కు తొలి రజతం.. చరిత్ర సృష్టించిన బసంత్..!



అమెరికాలోని ఒరెగా వేదికగా జరుగుతున్న అండర్ 20 ఛాంపియన్ షిప్స్ 2026లో భారత అథ్లెట్లు పతకాల వేట కొనసాగిస్తున్నారు. జావెలిన్ త్రోలో పదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ అశిష్ యాదవ్ రజతం కొల్లగొట్టగా.. హై జంప్‌లో బసంత్ కుమార్ మేఘ్వాల్ (ధీుయిత్ ఖబఖితీ వీవస్త్రష్ఖుశ్రీ) చరిత్ర సృష్టించాడు. పురుషుల ఫైనల్లో సత్తా చాటిన బసంత్ వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో వెండి వెలుగులు విరజిమ్మాడు.అండర్ 20 ఛాంపియన్‌షిప్స్‌లో భారత కుర్రాళ్లు రికార్డులు పట్టేస్తున్నారు. జావెలిన్ త్రోలో భావి తారగా ఎదుగుతున్న అశీష్ యాదవ్ సిల్వర్ మెడల్ సాధించిన మరునాడే.. హై జంపర్ బసంత్ కుమార్ మేఘ్వాల్ సైతం వెండి పతకం గెలుపొందాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో భారత అథ్లెట్ రెండో ప్రయత్నంలో ఏకంగా 2.21 మీటర్ల ఎత్తు దూకాడు. తద్వారా వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్వనతో రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ అందుకున్నాడు.అండర్ 20 ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు హై జంప్‌లో తొలి పతకం సాధించిన బసంత్ చరిత్రకెక్కాడు. లాంగ్ జంప్‌లో షహన్వాజ్ ఖాన్ కాంస్యంతో మెరిశాడు. శనివారం పురుషుల జావెలిన్ త్రో ఫైనల్లో అశీష్ యాదవ్ 74.09 మీటర్ల దూరం ఈటెను విసిరి రెండో స్థానంతో రజతం పట్టేసిన విషయం తెలిసిందే. పదేళ్ల క్రితం నీరజ్ పసిడి గెలిచిన ఈ టోర్నీలో అశీష్ అంచనాలు అందుకుంటూ మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాడు.

# బంగ్లాదేశ్ పర్యటనపై అనిశ్చితి..

**కేంద్రం అనుమతి కోరనున్న బీసీసీఐ..!**



భారత్‌లో టీ20 ప్రపంచకప్‌ను బాయ్‌కాట్ చేసిన బంగ్లాదేశ తో వన్డే సిరీస్‌పై అనిశ్చితి కొనసాగుతోంది. కొత్తగా ప్రకటిం చిన షెడ్యూల్ ప్రకారం ఈ ఆగస్టులోనే టీమిండియా బంగ్లా పర్యటనకు వెళ్లాలి. కానీ, ఇప్పటివరకూ బీసీసీఐ(దీజజ×) నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఇరుదేశాల బోర్డుల మధ్య సఖ్యత లేకపోవడం, భద్రతపరమైన ఆందోళనల నేపథ్యంలో కేంద్రం అనుమతి కోరనుంది బీసీసీఐ. బంగ్లాదేశ్ పర్యటన విషయంలో భారత బోర్డు సొంతంగా నిర్ణయం తీసుకోలేదని ఇండియా టుడేతో బీసీసీఐ ప్రతినిధులు చెప్పారు. బంగ్లాలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ద్వైపాక్షిక సిరీస్ నిర్వహణకు సిద్ధంగా ఉన్నందున కేంద్రం అనుమతి తీసుకోవాలని బీసీసీఐ భావిస్తోంది.

'బంగ్లాదేశ్ పర్యటన విషయంలో మేము కేంద్రం అనుమతి తీసుకుంటాం. ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చాకే నిర్ణయం ప్రకటిస్తాం. ప్రస్తుత పరిస్థితుల్లో మాకు మేముగా ఏ నిర్ణయం తీసుకోలేం. ఇప్పటివరకూ బంగ్లాదేశ్‌కు టీమిండియాను పంపాలా? వద్దా? అనేదానిపై ఏమీ ఆలోచించలేదు. అయితే.. త్వరలోనే ప్రభుత్వాన్ని సంప్రదిస్తాం. సిరీస్ విషయమై బంగ్లా బోర్డు మాకు లేఖ రాసింది. ఇప్పటికైతే ఇరుదేశాల బోర్డులు నిత్యం టచ్‌లోనే ఉన్నాయి' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.



**భద్రతకు హామీ..**

సంపన్నమైన భారత క్రికెట్ నియంత్రణ మండలితో సంబంధాలు పునరుద్దరణ కోసం బంగ్లాదేశ్ బోర్డు(దీజదీ) తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. భారత్‌లో టీ20 వరల్డ్‌కప్ ఆడేది లేదని బెట్టుచేసి చివరకు వేటుకు గురవ్వడంతో బుద్ధి తెచ్చుకున్న బీసీబీ.. ద్వైపాక్షకి సిరీస్‌కు సిద్ధమంటోంది. టీమిండియా వస్తే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తామని బంగ్లా క్రికెట్ బోర్డు సెక్యూరిటీ కమిటీ చైర్మన్ సయీద్ ఇబ్రహీం అహ్మద్ (ఝుఎవవస ×ఎతీఝుష్ట్రఱఎ ాష్ట్రఎవస) అన్నాడు. భారత జట్టుతో సిరీస్ జరిపేందుకు తాము ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోబోమని సయీద్ పేర్కొన్నాడు. షెడ్యూల్ ప్రకారం నిరుడు జూన్‌లో టీమిండియా వన్డే సిరీస్ కోసం బంగ్లాదేశ్‌కు వెళ్లాలి. కానీ, అంతర్గత సంక్షోభం కారణంగా పర్యటన వాయిదా పడింది. దాంతో, షెడ్యూల్‌ను ఈ ఏడాది(2026) సెప్టెంబర్‌కు మార్చారు. కానీ, బంగ్లాలో హిందువులపై హింస, దాడులు.. ఐపీఎల్ నుంచి పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తొలగించడం వంటివి ఇరుబోర్డుల మధ్య దూరాన్ని పెంచాయి. దానికి తోడు.. ఇండియాలో టీ20 ప్రపంచకప్‌ను బాయ్‌కాట్ చేయడం ద్వారా బంగ్లాదేశ్ బోర్డుకు, బీసీసీఐకి మధ్య అంతరం మరింత ఎక్కువైంది. ఈ నేపథ్యంలో.. ఆర్థికంగా నష్టపోయిన తమ బోర్డుకు ఊతమిచ్చేందుకు సెప్టెంబర్‌లో తమదేశానికి టీమిండియా వస్తే బాగుండని బీసీబీ కోరుకుంటోంది. అందుకే.. బీసీబీ భద్రతా కమిటీ ఛైర్మన్ సయీాబ్ భద్రత కల్పించేందుకు మేము సిద్ధమని ప్రకటించాడు.

# సిరాజ్ హ్యాట్రిక్ సిక్సర్లు..

## వామప్ మ్యాచ్‌లో టీమిండియా జయభేరి



శ్రీలంక పర్యటనలో ఉన్న భారత జట్టు వామప్ మ్యాచ్‌లో జయబేరి మోగించింది. దేవ్‌దత్ పడిక్కల్(142 నాటౌట్) భారీ శతకంతో కోలుకున్న టీమిండియా ఆపై ఆల్‌రౌండ్ షోతో ప్రత్యర్థిని వణికించింది. లంక 2006 వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్ చేయగా.. స్వల్ప ఛేదనలో యశస్వీ జైస్వాల్(61), శుభ్‌మన్ గిల్(44)లు మెరిశారు. ఆఖరి ఓవర్లో సిరాజ్(32 నాటౌట్) హ్యాట్రిక్ సిక్సర్లు బాదడంతో 6 వికెట్ల తేడాతో టీమిండియా గెలుపొందింది. మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో తొలి రోజు తేలిపోయిన భారత జట్టు అద్భుత విజయం సాధించింది. దేవ్‌దత్ పడిక్కల్(142 నాటౌట్) అజేయ శతకానికి రవీంద్ర జడేజా(61) హాఫ్ సెంచరీ తోడవ్వగా భారీ స్కోర్ కొట్టిన టీమిండియా.. మూడో రోజు 357/6 వద్దే ఇన్నింగ్స్ డిక్లేర్ చేసి.. శ్రీలంకను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. 6 పరుగుల ఆధిక్యంతో ఆట మొదలెట్టిన లంక ఎక్స్ఐ .. 200/6 వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. లంక నిర్దేశించిన 207 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(61), కెప్టెన్ శుభ్‌మన్ గిల్(44)లు శుభారంభమిచ్చారు. రిషభ్ పంత్(28), ధ్రువ్ జురెల్(17)లు విఫలైమనా.. జడేజా(22), సిరాజ్(32 నాటౌట్)లు బ్యాట్ ఝులిపించారు. దాంతో, గిల్ సేన6 వికెట్ల తేడాతో లంకను చిత్తు చేసింది.



**ఆదుకున్న జడ్డూ, పడిక్కల్**

రెండు టెస్టుల సిరీస్‌కు సన్నాహక మ్యాచ్‌లో భారత జట్టు ఆదిలో తడబడినా చివరకు నిలబడింది. మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా(142 నాటౌట్) భారీ శతకంతో రెచ్చిపోయాడు. కేఎల్ రాహుల్(41), రవీంద్ర జడేజా(63 రిటైర్డ్ హర్ట్)లతో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన పడిక్కల్.. ఆఖరి ఓవర్ వరకూ క్రీజునంటుకుపోయాడు. మానవ్ సుతార్(41) సైతం గొప్పగా ఆడడంతో టీమిండియాను ఆలౌట్ చేయాలనుకున్న లంక బౌలర్ల ఆశలు ఆవిరయ్యాయి. ఓవర్‌నైట్ స్కోర్ 357/6తో రెండో రోజు ఆటను ముగించిన భారత్.. మూడోరోజు తొలి బంతికి ముందే ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన లంక 363–8 వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే.

## ఆటగాళ్లేం యంత్రాలు కాదు

**వీవీఎస్ లక్ష్మణ్**



బెంగళూరు: భారత జట్టులో ఆటగాళ్ల గాయా లు ఇటీవల పెద్ద తలనొప్పిగా మారగా బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో సీవోఈ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ స్పందించాడు. క్రికెటర్లేం యంత్రాలు కాదని, కోలుకోవడానికి వారికీ తగినంత సమయం కావాలని అతడు అభిప్రాయపడ్డాడు. అంతేగాక సీవోఈ అనేది కేవలం పునరావాస కేంద్రం కాదని, క్రికెటర్లు అత్యున్నత స్థాయిలో రాణించడానికి వారికి తోడ్పాటునందించడమూ తమ బాధ్యతల్లో భాగమని చెప్పాడు. ఆటగాళ్ల గాయాల విషయంలో ఏ ఒక్కరినీ బలిపశువుగా చేయడం సరికాదన్న లక్ష్మణ్.. బీసీసీఐ, సీవోఈ, భారత జట్ల (పురుషుల, మహిళల) మధ్య అద్భుతమైన సమన్వయం ఉందని పునరుద్ఘాటించాడు. ఆటగాళ్ల ఫిట్‌నెస్‌కు సంబంధించి ఎప్పటికప్పుడూ సెలక్షన్ కమిటీకి నివేదికలు అందజేస్తామని వీవీఎస్ తెలిపాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609